# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 160 మంగళవారం 23-04-2024 పేజీలు : 5



విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# ఓటమి భయంతోనే మోడీ మత చిచ్చు

ఆదిలాబాద్ , : ప్రధాని మోడీని ఓట మి భయం వెంటాడుతోందని, అందుకోసమే రెండు మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలకు తెరలేపారని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లింలకు పంచి పెడుతుందంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవన్నా రు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిందని, ఏ నాడూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేద ని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ, కెసిఆర్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, తన బిడ్డ బెయిల్ కోసం మాజీ సిఎం ఐదు స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల తలలు మోడీకి తాకట్టు పెట్టారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా మేడ్చల్ మల్కాజిగిరి జి ల్లా, శామీర్‌పేట మండలం, అంతాయిపల్లిలో సోమవారం ని ర్వహించిన జనజాతర బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. లోక్‌సభ నియోజకవర్గంలోని ఏడు సెగ్మెం ట్ల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున సభలో పా ల్గొన్నారు.


ప్రధాని మోడీని ఓట మి భయం వెంటాడుతోందని, అందుకోసమే రెండు మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలకు తెరలేపారని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లింలకు పంచి పెడుతుందంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవన్నా రు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిందని, ఏ నాడూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేద ని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ, కెసిఆర్ మధ్య చీకటి ఒప్పందం ఉందని, తన బిడ్డ బెయిల్ కోసం మాజీ సిఎం ఐదు స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల తలలు మోడీకి తాకట్టు పెట్టారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా మేడ్చల్ మల్కాజిగిరి జి ల్లా, శామీర్‌పేట మండలం, అంతాయిపల్లిలో సోమవారం ని ర్వహించిన జనజాతర బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. లోక్‌సభ నియోజకవర్గంలోని ఏడు సెగ్మెం ట్ల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున సభలో పా ల్గొన్నారు.

అంతకు ముందు ఆయన ఆదిలాబాద్, నిజామా బాద్‌లలో జరిగిన జనజాతర సభల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ కుట్రపూరిత రాజకీయాలను తిప్పికొట్టాలనిఅన్నారు. మోడీ, కెసిఆర్ తోడు దొంగలని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్‌కు మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని తొక్కి బొందపెట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లింలకు పంచుతారని మాట్లాడటం ప్రధానికి గౌరవమా




అని అన్నారు. బిజెపి మతాలు, భాషల మధ్య చిచ్చుపెట్టి నీచ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాముడి పేరుతో ఎంతకాలం రాజకీయాలు చేస్తారని విమర్శించారు. దేవుడు గుడిలో భక్తి గుండెల్లో ఉన్నావాడే నిజమైన హిందువని, తాను నిజమైన హిందువునని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాను కమ్యూనిస్టునని చెప్పుకునే ఈటల రాజేందర్ మతతత్వ బిజెపి నుండి ఎలా పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ అవినీతి, ధరిణితో కొల్లగొట్టిన భూములపై విచారణ కోసం ఈటల రాజేందర్ నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి ఎందుకు ఆదేశాలు తీసుకురాలేదని నిలదీశారు.కెసిఆర్‌ను విమర్శించే ఈటల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెటిఆర్‌ను ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఇద్దరి మధ్య ఉన్న అవగాహన ఏమిటని ప్రశ్నించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. స్విస్ బ్యాంకులో దాచిన రూ.లక్షల కోట్ల నల్ల ధనాన్ని తెచ్చి జన్‌ధన్ ఖతాల్లో వేస్తానని విస్మరించారని, ఏడాదికి కోటి ఉద్యోగాలు ఏమయ్యాయని అన్నారు. మోడీకి ఓట్లు ఎందుకు వేయాలని అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీల అమలుపై చర్చకు సిద్ధమా అని ఈటల రాజేందర్‌కు సిఎం సవాల్ విసిరారు. ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా చేసిన సర్వేలో ఆకలి సూచిలో భారతదేశం 111 స్థానంలో ఉన్నందుకు మోడీ సిగ్గుపడాలని అన్నారు. మతం, దేవుడు పేరుతో రాజకీలు చేసే బిజెపిని పొలిమేరల వరకు తరిమికొట్టాలని రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. %మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధికి పూచీ తనదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## నా జోలికి రావాలంటే అందరూ భయపడతారు... కానీ ఇతడు సైకో కాబట్టి ఏమైనా చేయగలడు

**కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రజాగళం సభ-తన 40 ఏళ్ల ప్రస్థానంలో జగన్ వంటి నేతను చూడలేదన్న బాబు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశాడని విమర్శలు-పెరుగు, మీగడ మింగి ప్రజలకు మజ్జిగ నీళ్లు పోస్తున్నాడని ఆగ్రహం**

అమరావతి: తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జగన్ వంటి నేతను ఎక్కడా చూడలేదని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. తన జోలికి రావాలంటే అందరూ భయపడతారని, కానీ ఇతడు సైకో కాబట్టి భయమేమీ లేకుండా ఏమైనా చేస్తాడని వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో తాను కూడా బాధితుడినే అని చంద్రబాబు పేర్కొన్నారు.

చంద్రబాబు ఇవాళ కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... జగన్ చేసేదంతా విధ్వంసమేనని విమర్శించారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రంలో ఏ వ్యవస్థను వదిలిపెట్టకుండా నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. వ్యవసాయ శాఖ, విద్యాశాఖ పనిచేయడంలేదని, ప్రజలకు ఆరోగ్యం అందడంలేదని అన్నారు. ఈ సైకో జగన్ వల్ల అమరావతి పోయింది, పోలవరం పోయింది, పరిశ్రమలు పోయాయి అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. "జడ్జిలను తిట్టేవాళ్లను, సీబీఐ కేసు ఉన్నవాళ్లను పక్కనబెట్టుకుని ఊరేగుతున్నాడు. ప్రజలు ఇతని ప్రవర్తనను గమనించాలి. రాష్ట్రాన్ని సర్వం దోచేశాడు... పెరుగు, మీగడ మొత్తం మింగేసి మీకు మజ్జిగ నీళ్లు పోస్తున్నాడు. ఇతడికి డబ్బుల పిచ్చి... డబ్బుల కోసం ఏమైనా చేస్తాడు. అందుకే జే బ్రాండ్ పేరుతో నాసిరకం మద్యం తీసుకువచ్చాడు. నేను ఉన్నప్పుడు క్వార్టర్ బాటిల్ రూ.60... ఇప్పుడు రూ.200! మీ డబ్బులు రూ.140 దొబ్బేస్తున్నాడు ఈ జలగ సైకో జగన్. ఏ మద్యం షాపులో అయినా ఆన్ లైన్ పేమెంట్లు ఉన్నాయా? అందులో రహస్యం ఏంటి? ఇవాళ టీకొట్లు, తోపుడు బళ్లలో కూడా



ఆన్ లైన్ పేమెంట్లు ఉన్నాయి. కానీ మద్యం షాపుల్లో మాత్రం లేవు. ఇలా రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దెబ్బతీశాడు. మద్యపాన నిషేధం అన్నాడు... చేశాడా? మద్యపాన నిషేధం తర్వాతే ఓటు అడుగుతా అని చెప్పిన నీకు ఇప్పుడు ఓటు అడిగే హక్కు ఉందా? ప్రత్యేక హోదా తెచ్చాడా? సీపీఎస్ రద్దు చేస్తానన్నాడా లేదా? కరెంటు చార్జీలు తగ్గిస్తానన్నాడా లేదా? తగ్గించకపోగా, తొమ్మిదిసార్లు పెంచాడు. నా పాలనలో నేను కరెంటు చార్జీలు పెంచలేదు. సమర్థుడైన నాయకుడి పాలనలో చార్జీల పెంపు ఉండదు. జగన్ మోహన్ రెడ్డి ఒక మాట చెబుతున్నాడు... అందరూ ఏకమై వస్తున్నారంట... ఆయన ఒక్కడే వస్తున్నాడంట... ఆయన సింహం అంట! ఒక దొంగ... ఒక దోపిడీదారుడు... మీ ఇంటి మీదికి వస్తే మీరేం చేస్తారు? మనిషికి ఏం దొరికితే అది తీసుకుని రోడ్డు మీదికి వస్తారు, ఊరంతా ఏకమవుతారు, అందరూ కలిసి దొంగను తరుముతారు. రాష్ట్రంలో అదే పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో బందిపోటు దొంగొచ్చాడు...

## మోదీ అంటే..గ్యారెంటీ! - అధికారం అంటేనే ప్రజా సేవ

**- ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది - ప్రధాని పీఠంపై కూర్చొని ఎంజాయ్ చేయడం లేదు - ప్రజల విశ్వాసంతో విజయం సాధించాం - సిద్ధాంతాలను, కలలను అమలు చేశాం - సెంటిమెంట్లతోనే అప్పట్లో కాంగ్రెస్ గెలిచింది - యావత్ దేశం వారి వెంటే నడిచింది - ప్రజలు కోరుకున్నది వారు చేయలేదు - సాధారణ ప్రజల కంటే ఎక్కువ సమయం పనిచేస్తున్నా సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్.. సబ్‌కా ప్రయాస్ నినాదం - దేశ ప్రజల వద్దకు ఆత్మ విశ్వాసం, గ్యారెంటీలతో వెళ్తున్నాం - సుస్థిర ప్రభుత్వం ఏం చేసిందో అంతా చూస్తున్నారు - ప్రపంచ దేశాలన్నీ భారత్‌ను ఎంతో గౌరవిస్తున్నాయి - పాలసీలు, విధానాలే మా ప్రభుత్వానికి ప్రాణవాయువు**

ఢిల్లీ: భారత దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకున్నాయి. ప్రజల ఆశలు, ఆశయాలను పట్టించుకోలేదు. దీంతో ప్రపంచం ముందు భారత దేశం చిన్నచూపునకు గురయ్యింది. అయితే.. నేను దేశ పరిస్థితులను, ప్రపంచ పోకడలను ప్రజలకు తెలియజేశాను. అప్పట్లో నాకు అవకాశం మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాత దేశ పరిస్థితుల తీరును సమూలంగా మార్చేశాను. ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చేలా సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేశాం. పదేండ్లుగా కేంద్రంలోని ప్రభుత్వం ప్రజా జీవన విధానంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చింది. ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అవినీతి రహిత పాలన అనేది మాకు ఎంతో కీలకం. అయితే.. దర్యాప్తు సంస్థల పనితీరు బాగుంటే.. తామేదో చేసినట్టు కొంతమంది ఆరోపణలు చేస్తున్నారు. వాటి పని అవి చేసుకుంటూ పోతే ప్రశ్నించడం ఎందుకు?.. పనిచేయకుంటే బాధపడాలి కానీ, పనిచేస్తుంటే ఎందుకు బాధపడాలి అని ప్రధాని మోదీ అన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు మొదటి విషయం ఏమిటంటే ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలనే ఆకాంక్ష ప్రతి రాజకీయ పార్టీకి వుంటుంది. ప్రజల విశ్వాసంతో విజయం సాధించి



అధికారంలోకి వచ్చిన తర్వాత సిద్ధాంతాలను, కలలను అమలు చేసేందుకు ప్రయత్నించాలని నేను కోరుకుంటున్నా. ఏ రాజకీయ పార్టీకైనా ఇలాంటి ఆశయం లేకపోతే ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రజాస్వామ్యం ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు ఏదో ఒక రోజు అధికారంలోకి

మిగతా 2లో

## భవిష్యత్తు మనదే.. కష్టపడి పని చేయండి- కేటీఆర్



హైదరాబాద్: భవిష్యత్తు అంతా బీఆర్ఎస్ దేనని ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలియజేశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో సిరిసిల్ల పట్టణ క్లస్టర్, వైస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై పార్లమెంట్ ఎన్నికల కోసం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందన్నారు. గ్యారంటీలు అమలు చేయడం సాధ్యం కాదని, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, భవిష్యత్తు అంతా మనదేనన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటితే తిరిగి పూర్వ వైభవం వస్తుందన్నారు. రైతు సమస్యలను గాలికి వదిలేసారని, ప్రభుత్వ చేతకానితనంతో అన్నం పెట్టే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రైతుబంధు అందించలేదని, డిసెంబర్ 9వ తేదీన రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు నెలలు గడిచినా అమలు చేయడం లేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో రైతులను మరోసారి మోసగించేందుకు ఆగస్టు 15వ తేదీ అని ముఖ్యమంత్రి మరోసారి కొత్త డ్రామాకు తెర లేపారన్నారు.

## సీబీఐ అరెస్టుపై కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే 2కు వాయిదా

**- ఈడీ అరెస్టుపై ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కొనసాగుతున్న విచారణ**

**- సీబీఐ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన రౌస్ అవెన్యూ కోర్టు.. ఈడీ కేసులో ఎలాంటి తీర్పు వస్తుందోనని ఉత్కంఠ**

ఢిల్లీ: సీబీఐ అరెస్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు మే 2కు వాయిదా వేసింది. ఈడీ అరెస్టులో ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ



కొనసాగుతోంది. సీబీఐ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన న్యాయస్థానం.. ఈడీ కేసులో ఎలాంటి తీర్పు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది.

## హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ అగరబత్తిపై కూడా జీఎస్టీ వేసింది: మంత్రి సీతక్క

**◆ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం లేదనే బీఆర్ఎస్‌ను ప్రజలు పక్కన పెట్టారని వ్యాఖ్య ◆ గ్యారెంటీలకే గ్యారెంటీ రేవంత్ రెడ్డి అన్న మంత్రి సీతక్క ◆ కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్న మంత్రి**




**ఆదిలాబాద్:** హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ దేవుడిని పూజించే అగరబత్తులపై కూడా జీఎస్టీ వేసిందని తెలంగాణ మంత్రి సీతక్క విమర్శించారు. ఆదిలాబాద్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆమె మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయకపోవడం వల్లే బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు పక్కన పెట్టారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. గ్యారెంటీలకే గ్యారెంటీ రేవంత్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు.

## అలా చేయకపోతే రాజీనామా చేస్తావా?: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ రావు సవాల్

**- ఆగస్ట్ 15లోగా రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేయాలని సవాల్**

**- రైతుబంధు పూర్తిగా వేయలేదుకానీ, రుణమాఫీ చేస్తానని చెబుతున్నారని ఎద్దేవా**

**- కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు 100 కారణాలు ఉన్నాయన్న హరీశ్ రావు**



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. అగస్ట్ 15లోగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని చెబుతున్నారని... ఆ లోగా చేయకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? అని సవాల్ చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ... అగస్ట్ లోగా రూ.39వేల కోట్ల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి చెబుతున్నారన్నారు. ఇప్పటి వరకు రైతుబంధు పూర్తిగా వేయలేదు కానీ... రుణమాఫీ చేస్తానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్

మిగతా 2లో

# మోదీ అంటే..గ్యారెంటీ!

# అధికారం అంటేనే ప్రజా సేవ

వచ్చి తమ ఆలోచనల ఆధారంగా దేశానికి సేవ చేస్తామనే భావన కలిగి ఉండాలి. ఇది ప్రజాస్వామ్యానికి అవసరం. బీజేపీ విషయానికొస్తే.. 2014కు ముందు కాంగ్రెస్‌కు 5-6 దశాబ్దాలు పాలించే అవకాశం వచ్చింది. ఆనాడు వారికి ప్రతిపక్షం లేదు. ఇప్పటిలాగ మీడియా కూడా అంతగా లేదు. ఉన్నా ఇంత ఎఫెక్టివ్ గా పనిచేసేది కాదు. అంటే ఓ రకంగా వారు ఏం చేసినా ఎదురు చెప్పేవారు లేరు. దేశం కూడా వారి వెంటే ఉండేది. స్వాతంత్ర్యోద్యమం తర్వాత సెంటిమెంట్లు ఉన్నందున యావత్ దేశం వారు కోరుకున్నది చేయగలిగింది. కానీ, వారు ఆ అవకాశాన్ని కోల్పోయారు. క్రమంగా పరిస్థితులు మరింత దిగజారాయి. అలాంటి పరిస్థితుల్లో 2013లో నాకు భారతదేశం గురించి ఏం తెలుసో, ప్రపంచం గురించి ఏం తెలుసో ప్రజలకు చెప్పాను.దేశం సమస్యాత్మక పరిస్థితుల్లో ఉన్నపుడు ప్రజలు నన్ను నమ్మారు%ొ% సేవ చేయడానికి అవకాశం ఇచ్చారు. 2014 సంవత్సరంలో ఆశలు చిగురించాయి. ప్రజల హృదయాల్లోనే కాదు నా ఆలోచనల్లోనూ ప్రజల అంచనాలను నెరవేరుస్తామనే ఆశ ఉంది. వచ్చే ఐదేళ్లు ప్రభుత్వాన్ని నడపడం అంటే.. నేను పాలించను, ప్రజాసేవ చేస్తానంతే. నా దృష్టిలో ప్రభుత్వాన్ని నడపడం అంటే పాలించడమని అర్థం కాదు. సేవచేయడం. నేను ప్రధాని పీఠంపై కూర్చుని ఎంజాయ్ చేయాలనుకునే రకం కాదు. నేను ప్రజల కోసం సాధారణ పౌరుడికంటే కష్టపడి పనిచేస్తా. మా పనితీరును ప్రజలు చాలా నిశితంగా గమనిస్తున్నారు. 2014లో ఆశాజనక వాతావరణం ఉంటే, 2019లో అది విశ్వాసంగా మారింది. సామాన్య ప్రజలు చూపించే నమ్మకం నాలో కొత్త విశ్వాసాన్ని నింపింది. మేము సరైన దిశలోనే ఉన్నామని అనుకున్నాను. దేశంలో సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్ అనే మంత్రాన్ని అమలు చేయగలిగాం. 2019లో ఆత్మవిశ్వాసంతో ఎన్నికలకు వెళ్లాము. కానీ, 2024లో దేశ ప్రజల వద్దకు సంపూర్ణ విశ్వాసంతో వెళుతున్నాం.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా 13-14 ఏళ్ల అనుభవం, 10 ఏళ్ల ప్రధానిగా అనుభవంతో చెబుతున్నా %ొ% నా పనితీరును బట్టి చెబుతున్నా%ొ% ఈసారి ప్రజలవద్దకు గ్యారంటీలతో వెళుతున్నాం. అంటే మొదట ఆశ, తర్వాత నమ్మకం, ఇప్పుడు హామీ. ఒక హామీ ఇచ్చామంటే అది మనపై పెద్ద బాధ్యతను పెడుతోంది. ప్రపంచానికి ఈరోజు భారత్‌పై నమ్మకం ఏర్పడిందని నేను భావిస్తున్నా. 30 ఏళ్లుగా భారత్‌లో అస్థిర ప్రభుత్వాలను ప్రపంచం చూసింది. అస్థిర ప్రభుత్వాల వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో ప్రపంచం ముందు భారత్‌కు విలువ లేకుండా పోయింది. అయితే సుస్థిర ప్రభుత్వం ఏం చేయగలదో దేశ ఓటర్లు చూశారు. అందుకే మోదీ 2024 ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అనుకుంటున్నారు.

బీజేపీ పోటీ చేయడం లేదని అనుకుంటున్నారు.. దేశ ప్రజలే పోటీ చేస్తున్నట్లు భావిస్తున్నారు. దేశ ప్రజలు 10 ఏళ్ల అనుభవంతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందుకే ఈ ఎన్నికలకు చాలా ప్రాధాన్యం ఉంది. నేను చాలా కాలంగా ప్రజా జీవితంలో పని చేస్తున్నాను. నేను 'సంఘటన్' కార్యకర్తగా కూడా పనిచేసాను. కాబట్టి పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థంచేసుకోగలను. నేను జ్యోతిష్కుడిని కాదు.. కానీ ఎక్కడికి వెళ్లినా అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోగలను. దాన్ని బట్టి మాట్లాడగలను. ఎన్నికల సమయంలో మాత్రమే పర్యటనలు చేసే వ్యక్తిని కాదు. సాధారణంగా వారానికోసారి ప్రయాణిస్తా. ప్రతి శుక్రవారం, శనివారం, ఆదివారం ఏదో ఒక ప్రదేశానికి వెళ్తా. అధికారిక పనులు కూడా ప్రజల మధ్యనే చేస్తున్నా. కాబట్టి నేను మారుతున్న పరిస్థితులను అంచనా వేయగలుగుతున్నా. ఇప్పుడు కనిపిస్తున్న వన్ సైడ్ వాతావరణం ఎన్నికలు ప్రకటించిన తర్వాత సృష్టించబడలేదని నమ్ముతున్నా. ప్రజల అపూర్వ మద్దతుతో పాటే గత 10 సంవత్సరాలుగా ఇది పెరుగుతూ వస్తోంది.మీరు సాధారణ ఓటరు అయితే ఓటు వేసేటప్పుడు ఏమనుకుంటారు? నేను దేశాన్ని ఎవరికి ఇస్తున్నాను? అని ముందుగా మీరు ఆలోచించండి. అప్పుడు మీరు చూసే వ్యక్తులను పోలుస్తారు. అప్పుడు అనుకుంటారు మేము దేశానికి మంచి చేసిన ట్రాక్ రికార్డ్ వున్నవారి చేతుల్లో పెట్టాలని. చెప్పింది చేసి చూపించేవారిని ఎన్నుకుంటారు. ఇలాగే ఓ ఆలోచన ఏర్పడుతుంది. రెండోది మా మిత్రపక్షాలు ఎవరు, మా ఆలోచన ఏమిటి, మా ఎజెండా ఏమిటో మీరు చూస్తారు. ఇదే క్రమంలో ఇతరుల పనులు, అనుభవాలు ఎలా ఉన్నాయో కూడా చూస్తారు. ఈ ఎన్నికల్లో ఒక మంచి విషయం ఏమిటంటే 2014లో ఓటర్లు పోల్చడానికి తక్కువ అవకాశాలు ఉన్నాయి. అప్పుడు చాలా కోపం వచ్చింది. కానీ ఈసారి (గత ప్రభుత్వం) చేసేదానితో పోల్చారు%ొ% మోదీ ఇది చేస్తున్నారు, వాళ్లు ఈ తప్పు చేశారు, కానీ మోదీ చేయలేదు. వాళు తప్పు చేసేవారు, మోదీ చేయరు. ఇలా ఇలా పోల్చడం ద్వారా ఓటర్లు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే వారి కళ్లలో ప్రేమ, ఆకర్షణతో పాటు 'మిమ్మల్ని ఈ ఎన్నికల్లో గెలిపిస్తాం మోదీజీ! మీరు ప్రశాంతంగా ఉండండి, చింతించకండి' అనే బాధ్యత కనిపిస్తోంది.: మీరు దీన్ని గమనించినందుకు నేను కృతజ్ఞుడను. నేను ఆర్థికంగా బలమైన రాష్ట్రానికి చెందినవాడిని. 13 సంవత్సరాలు సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపాను. ఇక గత 10 సంవత్సరాలుగా ప్రధానిగా ఉన్నా. ప్రజలు నా జీవితాన్ని చూస్తున్నారు. నా సహచరులు కూడా నా జీవితాన్ని చూస్తున్నారు. వారు నా పద్ధతులు చూశారు. నేను ఇలాంటి విషయాలకు విలువ ఇస్తే ఎవరూ అడుగు కూడా బయటపెట్టలేరు. రెండో విషయం ఏమిటంటే.. మొదటినుంచి నా ప్రభుత్వాన్ని పాలసీలే నడిపించాలని కోరుకుంటాను. కొన్నిసార్లు విధానాల రూపకల్పనలో తప్పులు జరుగుతుంటాయి. వాటిని గుర్తించి విమర్శించే హక్కు ప్రజలకు ఉంటుంది. పాలసీతో తప్పొప్పులు ఉన్నపుడు అధికారులు కూడా చూస్తాం, చేస్తాం అనే పరిస్థితి ఉండదు. వివక్షకు అవకాశం ఉండదు. ఇక పౌరులు కూడా అది తన హక్కు అయితే దక్కుతుంది.. లేదంటే దక్కదని భావిస్తారు. కాబట్టి పాలసీలపై నమ్మకం పెరుగుతుంది.మేము కూడా కొన్ని అడుగులు వేయడం మీరు చూసారు. గతంలో 3, 4వ స్థాయి ఉద్యోగుల నియామకానికి ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ ఇంటర్వ్యూ కేవలం 30 సెకన్లలో ముగిసిపోయేది. అభ్యర్థి మంచివాడా, చెడ్డవాడా అని కేవలం 30 సెకన్లలో నిర్ణయించగల తెలివైన వ్యక్తిని నేను ప్రపంచంలో ఎక్కడా చూడలేదు. కాబట్టి ఇంటర్వ్యూ విధానం తీసివేయాలని చెప్పాను. అన్ని అర్హతలు గలవారు తమ బయోడేటా ఆధారంగా దరఖాస్తు చేసుకుంటారు. ఉద్యోగాలకు ఎవరు అర్హులో, ఎవరు కాదో కంప్యూటర్ నిర్ణయిస్తుంది. కంప్యూటర్ ఫలితాల్లో వచ్చిన మొదటి 200 మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను అందజేయండని చెప్పాను. అయితే అనుకున్నట్లుగా కాకుండా ఏ ఇద్దరో, ఏ నలుగురో బలహీనమైన వారు ఎంపిక కావచ్చు.. కానీ పాదర్శకంగా నియామకం జరిగింది కాబట్టే తనకు అవకాశం వచ్చిందని భావిస్తాడు. తన స్కిల్స్ పెంచుకుని బాగా పని చేయడానికి ప్రయత్నిస్తాడు.

ఇప్పుడు ఆదాయపు పన్ను మదింపు ఉంది. చాలా ఫిర్యాదులు వచ్చాయి. అక్కడ అవినీతికి అవకాశం ఉంది. కాబట్టి మేము దాన్ని సాంకేతికతతో అనుసంధానించాము. ఈ రోజు ముంబైలో ఫైల్ అయిన ఆదాయపన్ను గౌహతి, చెన్నై, కొచ్చి ఎక్కడైనా వుండొచ్చు.ఈ విషయం ఎవరికీ తెలియదు. అందువల్ల ఎలాంటి అవినీతికి తావులేకుండా పనులు జరుగుతాయి.. దీంతో ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుంది. కాబట్టి మేము డిజిటల్ విధానాన్ని ఉపయోగిస్తున్నాం. మేము పనుల్లో మానవ జోక్యాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం. ఇప్పుడు మనకు పోర్టల్ ఉంది. మీరుపోర్టల్‌కి రండి ప్రభుత్వం ఏ కొనుగోలు చేసినా పోర్టల్ లో ఉంటుంది. ఈ పోర్టల్ తో వేగంగా, నాణ్యతతో కూడిన సేవలు అందుబాటులోకి వచ్చాయి. కాబట్టి మేము కలిగి ఉన్న ఆన్‌లైన్ మెకానిజం, సౌకర్యవంతమైన కార్యాచరణ అన్ని విషయాల మంచి ఫలితం ఇస్తుందని నమ్ముతున్నాను.మేము 1 రూపాయి పంపితే 15 పైసలు మాత్రమే ప్రజలకు చేరుకుంటాయి అని కొందరు ప్రధానులు అన్నారు. అలా మధ్యమధ్యలో ఎవరో ఒకరు ప్రజాధనం తింటారు. కానీ ఇప్పుడు డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ ఫర్ చేస్తున్నాం. మేము 1 రూపాయి పంపితే 100 పైసలు ప్రజలకు అందుతాయి. కాబట్టి సామాన్య పౌరుడు కూడా తనకు దక్కాల్సింది సంపూర్ణంగా దక్కిందని భావిస్తాడు. కరోనా సంక్షోభ సమయంలో కూడా దేశం పూర్తిగా ప్రభుత్వానికి అండగా వుంది%ొ% ప్రజలు దేశం పెద్ద సంక్షోభం ఉందని నమ్మారు%ొ% మనలాంటి వారు కష్టపడి పనిచేస్తే దేశానికి మేలు జరుగుతుందని భావించారు.నేను ఆశ్చర్యపోయాను. రైల్వేలో టికెట్ కలెక్టర్ పనిని ఉదాహరణ తీసుకుందాం. అతను టిక్కెట్లను ఎందుకు తనిఖీ చేస్తాడు? మనం నిజాయితీ లేనివాళ్లమా? అని కూడా కొందరు అడగవచ్చు.

## అలా చేయకపోతే రాజీనామా చేస్తావా?: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

పార్టీని ఎందుకు ఓడించాలని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని... కానీ వారిని ఓడించేందుకు 100 కారణాలు చూపిస్తామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు ఓడించకుండా ఏం చేస్తారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, నమ్మకద్రోహం అని విమర్శించారు. రేవంత్ రెడ్డి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరిచ్చిన గ్యారెంటీలే మీకు భస్మాసురహస్తం అవుతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అని ఎద్దేవా చేశారు.నాలుగున్నర నెలల్లోనే ఏదేదో చేసినట్టు ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని ముఖ్యమంత్రి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ అంటే కరవు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తమని కలవడం లేదని మీ పార్టీ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు, వీహెచ్‌లే అంటున్నారన్నారు. మెడలో పేగులు వేసుకుంటా... మానవ బాంబునై పేలుతా... డ్రాయర్ ఊడగొడుతా.. ముఖ్యమంత్రి ఇలాగేనా మాట్లాడేది? అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్‌ను ఎందుకు ఓడించాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ఓడించడానికి వంద కారణాలు ఉన్నాయని, రేవంత రెడ్డి అంటే మాటల కోతలు%ొ% కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు అని ఎద్దేవా చేశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో బిఆర్ఎస్ ముఖ్యనాయకులతో హరీష్ రావు సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రూ.39 వేల కోట్లు రుణమాఫీ చేయకపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తావా? అంటూ ఛాలెంజ్ చేశారు.

రైతు బంధు పూర్తిగా ఇవ్వలేదు కానీ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అంటున్నాడని, కాంగ్రెస్ వారు ఇచ్చిన గ్యారెంటీలే పార్లమెంట్ ఎన్నికల్లో మీకు భస్మాసురహస్తం చూపిస్తాయని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఓటేయకపోతే పథకాలు బంద్ అవుతాయని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని, కాంగ్రెస్ అంటేనే కరవు, కరెంట్ కోతలు, మంచినీళ్ల కష్టాలు, అవినీతి అని విమర్శలు గుప్పించారు.

## కష్టపడి సేవ చేసేవారిని పార్టీలు గుర్తించాలి

**-కొన్ని సంవత్సరాల నుండి అధ్యక్షులుగా కొనసాగడం ఆయన నిబద్ధతకు నిదర్శనం**

**-గ్యాస్ డీలర్ గా పింగళి వెంకటేశ్వరరావు 42 సంవత్సరాల సుదీర్ఘసేవలు**






(ఫైల్ ఫోటో)



(ఫైల్ ఫోటో)

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),ఏప్రిల్22:** ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల్లో ఎన్నో సేవలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతలు ఉన్నప్పటికీ రాజకీయ కుటుంబంనుండి వచ్చినప్పటికీ రాజకీయంగా గుర్తించని పార్టీలు.కొన్ని సంవత్సరాల నుండి రాజకీయ నాయకుల వెంట ఉంటూ రాజకీయ విలువలు,సేవలు,మెలకువలువంట పట్టిచ్చుకున్న అనుభవజ్ఞులను రాజకీయంలో రాణించకుండా చేస్తున్నారు.1982వ సంవత్సరం నుండి గ్యాస్ డీలర్ గా సేవలందిస్తూ వరంగల్లులో 42 సంవత్సరాలు సుదీర్ఘంగా సేవ చేశారు.1993 వరకు తన జన్మ స్థలం వరంగల్లులో ఉంటూ వ్యాపారం అభివృద్ధి చేస్తూ అందరి ప్రశంసలు పొందారు.అని వార్య కారణాలవల్ల ఎంతో పేరు గల తన తండ్రి ప్రముఖ న్యాయవాదైన మృత్యుంజయ రావు అకాల మృతి కారణంగా కుటుంబాల బాధ్యతలు పింగళి వెంకటేశ్వరరావు పై పడ్డాయి.

**గ్యాస్ డీలర్ గా బాధ్యతలు:**

1994వ సంవత్సరం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా గ్యాస్ డీలర్లు ఆయనకు పదవి భాధ్యతలు అప్పగించారు.విధి నిర్వాహణలో నిష్పక్షపాతంగా ఉంటూ పలువురి ప్రశంసలు పొందారు.గతంలో గ్యాస్ వ్యాపారం నిత్యవసర వస్తువుల చట్టం పరిధిలోకి వస్తుంది కాబట్టి అప్పట్లో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే అరెస్ట్ లు జరిమానాలు చేసే పరిస్థితి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నప్పటికీ,ఏనాడు ఎలాంటి చిన్న సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ పలుమార్లు గ్యాస్ డీలర్లతో చర్చలు జరిపి చిన్న మచ్చకూడా రాకుండా అందరి మెప్పు పొందుతూ అందరికీ అటు రాజకీయ నాయకులతో,ఇటు అధికారులతో అనుకూలంగా ఉంటూ రాష్ట్రంలో నెంబర్ వన్ అధ్యక్షులుగా నేటికీ కొనసాగుతున్నారు.ఎన్నో కార్యక్రమాలు పివి వెంకటేశ్వరరావు చేసి ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు.అది కాకుండా తన ఇల్లే గ్యాస్ కార్యాలయంగా మార్చి అనునిత్యం గ్యాస్ డీలర్ల కొరకు పాటుపడడం వల్ల ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా 22 సంవత్సరాలు వారు కొనసాగారు.తర్వాత వారు ఉభయ రాష్ట్రాల గ్యాస్ అసోసియేషన్ ఏర్పాటు చేయడంలోనూ చేయవలసిన పనులన్నీ భాధ్యతయుతంగా స్వీకరించి సభ్యులు ఇచ్చినటువంటి డొనేషన్లు కూడా రాష్ట్రాల వారీగా పంచి వారి వారి రాష్ట్రాల కొత్త అధ్యక్షులను తన సమక్షంలో ఎన్నుకున్నారు.ఎవరి వాట వారికి పంచి మిగిలినది బాధితులను గుర్తించి పంచి ఇచ్చారు. అనంతరం వారిని దేశ అధ్యక్షునిగా దేశ గ్యాస్ డీలర్ల అధ్యక్షునిగా అన్ని రాష్ట్రాల గ్యాస్ డీలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకొని జాతీయ అధ్యక్షునిగా 2016 నుంచి కొనసాగుతున్నారు.జాతీయ అధ్యక్షునిగా ఎనిమిది సంవత్సరాలు కొనసాగడం విశేషం.ఇన్ని సంవత్సరాలు వారిని అధ్యక్షులుగా ఎన్నుకోవడం వారి నిబద్ధతకు నిదర్శనం.గ్యాస్ డీలర్లకు నిష్కలమైనటువంటి సేవలు చేస్తూ అధికారులతో ఏ సమస్యలున్న పరిష్కారం చేస్తూ అందరి భాధ్యతలు తనపై వేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేశారు కృషి చేస్తున్నారు పీవీ రావు.

**రాజకీయ జీవితం:**


ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో సెక్రెటరీగా కొనసాగుతూనే మాజీ మంత్రి ప్రణయ భాస్కర్ పై విజయంతో రాజకీయ జీవితాన్ని మొదలుపెట్టారు.మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు హాయంలో వారికి నమ్మకమైన వ్యక్తిగా ఉంటూ వారిని తన రాజకీయ గురువుగా ఎంచుకొని వారికొరకు పనిచేయడం అన్నిట్లో ముందుగా ఇచ్చిన బాధ్యతల సక్రమంగా నిర్వహించడం పివి రావు దగ్గర నమ్మకమైన వ్యక్తిగా గుర్తించి వరంగల్ సిటీ కాంగ్రెస్ వైఎస్ ప్రెసిడెంట్ గా నియమించారు.తర్వాత జిల్లా ట్రెజరర్ గా జిల్లా కాంగ్రెస్ లో పనిచేశారు.1977 వ సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో ఎంతో కృషి చేసి ఇందిరాగాంధీ రాహుల్ గాంధీ కుటుంబాలతో సత్సంబంధాలతో తన రాజకీయ గురువు అయిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ పెట్టడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పెట్టకపోవడం విభేదించి పరకాల ప్రభాకర్ రావుతో కలిసి బిజెపిలో చేరారు.బీజేపీలో కూడా వారికంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చేలా నడుచుకున్నారు.గుర్తించిన కేంద్రమంత్రి దత్తాత్రేయ వారి నమ్మకాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ నెంబర్ గా పింగళి వెంకటేశ్వరరావు కి అవకాశం ఇచ్చారు.పివి రావుకి బీజేపీ కోఆర్డినేటర్ గా ఉన్నప్పుడు బండి సంజయ్,కిషన్ రెడ్డి,దత్తాత్రేయ, ఇంద్రసేన రెడ్డి లాంటి వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాజకీయంగా ఎమ్మెల్యే కానీ,ఎంపీ స్థానం దక్కకపోవడం బాధాకరం.సేవాభావాలు, సమాజంలో గుర్తింపు ఉన్న వారిని ఏ రాజకీయపార్టీ గుర్తించకుండా అవసరానికి ఆయుధంగా చూస్తూ అవసరాలకు వినియోగించుకుని వధిలేస్తున్నారని ఆయన అభిమానులు వాపోతున్నారు. ఆయన సమర్ధతను ఆయనకున్న ప్రజా అభిమానాన్ని గుర్తించి రాజకీయ రంగంలో ప్రాముఖ్యత కల్పించాలని కోరుకుంటున్న అభిమానులు.

## 25,753 టీచర్ల నియామకాలు రద్దు

**- 4 వారాలలో జీతాలు వాపసు చేయాలి**

**- కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశం**

**- టీచర్ల నియామకాలలో అక్రమాలపై ఉద్యోగార్థుల పోరాట ఫలితం**



కోల్‌కత: స్టేట్ లెవల్ సెలెకన్‌టెస్ట్-2016(ఎస్ఎల్ఎస్‌టి) నియామక ప్రక్రియ ద్వారా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలలలో జరిగిన టీచర్ల నియమాకాలను అక్రమంగా తేలుస్తూ 25,753 నియమాకాలను కలకత్తా హైకోర్టు సోమవారం రద్దు చేసింది. నియమక ప్రక్రియకు సంబంధించి తదుపరి దర్యాప్తు జరిపి మూడు నెలలలో నివేదికను సమర్పించాలని జస్టిస్ దేబంగ్సు బసక్, మొహమ్మద్ షభర్ రషీదీలతో కూడిన డివిజన్ బెంచ్ సిబిఐని ఆదేశించింది. నాలుగు వారాలలో తాము తీసుకున్న జీతాలను వాపసు చేయాలని డివిజన్ బెంచ్ అక్రమంగా నియమితులైన టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బందిని ఆదేశించింది. వారి నుంచి డబ్బును వసూలు చేసే బాధ్యతను జిల్లా మెజిస్ట్రేట్‌కు హైకోర్టు అప్పగించింది. తాజా నియామక ప్రక్రియను చేపట్టాలని పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(ఎస్-ఎస్‌సి)ని డివిబెంచ్ ఆదేశించింది.24,640 ఖాళీ పోస్టుల కోసం ఎస్ఎల్ఎస్‌టి-2016కి 23 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. కాగా ఖాళీలు 24,640 ఉండగా 25,753 నియామక లేఖలు జారీ చేశారని పిటిషనర్ల తరపు న్యాయవాది ఫిర్దౌస్ షమీమ్ తెలిపారు. కాగా.. ఈఉత్తర్వుపై స్టే ఇవ్వాలని ప్రభుత్వం కోరినప్పటికీ డివిజన్ బెంచ్ తోసిపుచ్చింది. హైకోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళతామని ఎస్ఎస్‌సి చైర్మన్ సిద్ధార్థ్ మజుందార్ తెలిపారు. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత వెలుపల వేచి ఉన్న వందలాది మంది ఉద్యోగార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కొందరు ఆనందంతో కన్నీటి పర్యంతమయ్యారు. కొన్నేళ్లుగా తీర్పు కోసం పోరాటం సాగిస్తున్నామని, ఎట్టకేలకు న్యాయం తమకు దక్కిందని వారు చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ డివిజన్ బెంచ్ ఏర్పాటు చేశారు. కాగా 9,10.11,12 తరగతులకు టీచర్లను, గ్రూప్ సి, డి సిబ్బందిని ఎస్ఎస్ఎస్‌టి2016 ద్వారా కేటగిరీల వారీగా నియామకాల కోసం అభ్యర్థులను ఎస్ఎస్‌సి ఉంసిక చేయడానికి సంబంధించి పెద్ద సంఖ్యలో దాఖలైన పటిషన్లను డివిజన్ బెంచ్ సుదీర్ఘంగా విచారించింది. మార్చి 20న వాదనలు పూర్త ఇకాగా తీర్పును డివిజన్ బెంచ్ రిజర్వ్ చేసింది. పరీక్షకు హాజరై ఉద్యోగాలు దొరకని అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని కలకత్తా హైకోర్టుకు చెందిన సింగిల్ బెంచ్ నియామక ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సిబిఐ దర్యాప్తును ఆదేశించింది. అంతేగాక అక్రమాలు నిజమని తేలడంతో టీచింగ్, నాన్ టీచింగ్‌కు చెందిన అనేక ఉద్యోగాలను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ తమ వద్ద దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు 2023 నవరంబర్ 9న కొట్టివేస్తూ అన్ని పిటిషన్లను, అప్పీళ్లను విచారించడానికి ఒక డివిజన్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కోరింది. దీనిపై త్వరితంగా తీర్పును వెలువరించాలని కోరింది. డివిజన్ బెంచ్ ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు వీలుగా ఆరు నెలల పాటు రద్దు చేసిన ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో ఆదేశించింది. తన దర్యాప్తును పూర్తి చేసిన సిబిఐ నివేదికను హైకోర్టుకు సమర్పించింది. పశ్చిమ బెంగాల్ స్కూలు సర్వీస్ కమిషన్‌లో పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులతోపాటు మాజీ విద్యాశాఖ మంత్రి పార్థా చటర్జీని సిబిఐ గతంలోనే అరెస్టు చేసింది.

## కేజ్రీవాల్‌కు ఇన్సూలిన్ అవసరమన్న విషయంలో ఈడి అబద్ధం చెప్పింది: ఆతిషి

న్యూఢిల్లీ: మధుమేహం వ్యాధితో బాధపడుతున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఇన్సూలిన్ అవసరం. అయితే ఆయనకు ఇన్సూలిన్ అవసరమా, కాదా అన్న విషయంలో ఎయిమ్స్ స్పెషలిస్టులను సంప్రదించామని ఈడి కోర్టుకు అబద్ధాలు చెప్పిందని ఢిల్లీ కేబినెట్ మంత్రి ఆతిషి సోమవారం ఆరోపించారు. ఇదిలావుండగా కేజ్రీవాల్ జైలులో ప్రతిరోజు 15 నిమిషాలు డాక్టరును సంప్రదించడానికి, ఇన్సూలిన్ తీసుకోడానికి అనుమతి కోరుతూ శుక్రవారం తాజా వినతిని సమర్పించారు.ఢిల్లీ మంత్రి ఆతిషి విలేకరుల సమావేశంలో 'ఎయిమ్స్ స్పెషలిస్టులను సంప్రదించామని, వారు ఇన్సూలిన్ అవసరం లేదన్నారని, పైగా కేజ్రీవాల్ కు ఓ డైట్ ఛార్ట్ ను కూడా రూపొందించారని ఈడి కోర్టుకు అబద్ధమాడింది. పైగా ఆ డైట్ ఛార్ట్ ను డయబెటాలజిస్ట్, ఎండోక్రైనాలజిస్ట్ రూపొందించలేదు. డైటీషియన్లు ఎంబిబిఎస్ డాక్టర్లు కాదని మనకు తెలుసు. డైట్ ఛార్ట్ ప్రకారం వారు కేజ్రీవాల్‌కు ఇన్సూలిన్ అవసరం లేదని కోర్టుకు తెలిపారు' అని వివరించారు. ఇదిలావుండగా తిహార్ అడ్మినిస్ట్రేషన్ శనివారం ఎయిమ్స్ స్పెషలిస్టులతో కేజ్రీవాల్ కు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారని, అప్పుడు కేజ్రీవాల్ ఇన్సూలిన్ అంశాన్ని లేవనెత్తడం కానీ, లేక డాక్టర్లు ఇన్సూలిన్ ను పురమాయించడ కానీ జరగలేదని జైలు అధికారులు తెలిపారు.

## అమిత్ షాపై తీవ్ర వ్యాఖ్య... రాహుల్

**న్యూఢిల్లీ:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై 2018లో దాఖలైన పరువునష్టం కేసు విచారణను ఉత్తర ప్రదేశ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు మే 2వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసు విచారణ సోమవారం జరగాల్సి ఉందని, కానీ ఈ కోర్టుకు ఇంకా న్యాయమూర్తిని కేటాయించనందున విచారణ వాయిదా పడిందని రాహుల్ గాంధీ తరపు న్యాయవాది కాశీప్రసాద్ శుక్లా వెల్లడించారు. ఆరేళ్ల క్రితం బీజేపీ నేత విజయ్ మిశ్రా... రాహుల్ గాంధీపై పరువునష్టం దావా వేశారు.గత ఏడాది డిసెంబర్‌లో రాహుల్ గాంధీపై కోర్టు వారెంట్ జారీ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 20న అమేథీలో తన భారత్ జోడో న్యాయ్ యాత్రకు విరామం ఇచ్చిన రాహుల్ గాంధీ కోర్టుకు హాజరై బెయిల్ పొందారు.2018లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బెంగళూరులో విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ... అమిత్ షాపై విమర్శలు చేశారు.

## తొలి పలుకు

**అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్టస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.**

**ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.**



**పి.సైదులు**
**ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక**

## నారాయణ పాఠశాలలో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),ఏప్రిల్22:**మదీనగూడ లోని నారాయణ పాఠశాలలో పట్టభద్రుల దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న సందర్భంగా పట్టభద్రుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పట్టాలను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ లక్ష్మీ ప్రియ,ప్రముఖ పీడియాట్రిస్ట్ డాక్టర్ అమర్ వర్మ, నారాయణ,ఈ- చాంప్స కోఆర్డినేటర్ సల్మా లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ రాధిక,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి లో ధరిత్రి దినోత్సవం



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్22:**జడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి లో సోమవారం ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ రెడ్డి మాట్లాడుతూ...భూమీమ్మద వృక్ష సంపదను దాని యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ఓజోన్ పొర దెబ్బ తినడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవాళికి జబ్బులు వస్తున్నాయని అన్నారు. అందుకు విద్యార్థులు అనుసరించాల్సిన విధానాల గురించి అవగాహన కల్పించారు.పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి మొక్కలు పెంచాలని సూచించారు.విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### ఎస్ఓఈ పరీక్ష కు దంతాలపల్లి పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్22:**మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సీట్లు కోసం నిర్వహించిన ఎస్ఓ ఈ పరీక్ష కు గాను ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 46 బాలురు ఎంపిక కావడం జరిగింది.ఇందులో ఎంజెపి దంతాలపల్లి పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎం.సిద్ధు,ఆర్.వైశాంత్,వి.సాయి,వర్షిత్,ఏ.రిషి ఎంపిక అయ్యారు. వీరికి ఇంటర్మీడియట్ వరకు అన్ని వసతులతో ఉచిత విద్యను యాదాద్రి జిల్లాలోని అనంతారం ఎస్ఓఈ పాఠశాల నుండి అందించబడును వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరమణ,ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

### పెనుగాలులకు నేలరాలిన మామిడి కాయలు

**-ఈదురు గాలులు, అకాల వర్షాలకు కౌలు రైతులకు కష్టాలు**

**-మామిడి కోతకు వచ్చే దశలో మామిడి కౌలు రైతుకు అపార నష్టం**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్22:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి వీచిన ఈదురు పెను గాలులకు అకాల వర్షాలకు మామిడి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు.మామిడి కోతకు వచ్చే దశలో పెనుగాలుల తో పంట మొత్తం నేలపాలైంది.తిప్పారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వేల్పుల వెంకటేష్ అనే కౌలు రైతు తిప్పారెడ్డిగూడెంలో 8ఎకరాలు తోటను కౌలుకు తీసుకొని పూత దశ నుండి కోతులు రాకుండా నిత్యం కంటికి రెప్పలా కాపలా కాస్తున్న తరుణంలో మామిడికాయ కోతకు వచ్చే దశలో ఆదివారం రాత్రి వీచిన పెనుగాలులకు సుమారు మూడు టన్నుల మామిడికాయలు నేల పాలు కావడంతో నేలరాలిన మామిడి కాయలను చూసి మామిడి కౌలు రైతు కన్నీరు మున్నీరయ్యారు.అసలే ఈ ఏడాది మామిడి పంట అంతంత మాత్రమే ఉండగా గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాల్లో ఉన్న మామిడి రైతును పెను గాలులు, అకాల వర్షాలు నట్టేట ముంచాయి.పిందె,పూత దశలో అకాల వర్షాలు కురవడంతో బంకపడి చెట్లలో కాపు అంతంత మాత్రమే నిలిచింది.మిగిలిన కొద్దిపాటి పంట గాలులతో నేలరాలింది.అకాల వర్షానికి నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### నామినేషన్ వేసే ముందు మొక్కు చెల్లించుకున్న మాజీ ఎంపీ సీతారాం నాయక్



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్22:**మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో సుప్రసిద్ధ ఆలయమైన కురవి వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవారి ని బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ,ప్రొఫెసర్ సీతారాం నాయక్ దంపతులు కుటుంబ సమేతంగా కురవి వీరభద్ర స్వామి ని దర్శించుకున్నారు.ఎలాంటి కష్టనష్టాలు రానివ్వకుండా చల్లగా చూడాలని ఆ దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిజెపి శ్రేణులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలి

**-ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),ఏప్రిల్22:**గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని,నూతన పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో పారిశుద్ధ్యం,త్రాగునీటి సరఫరా,మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు,వడగాలులు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పారిశుద్ధ్యం పై చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాలు పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.వేసవిలో త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాముఖ్యత నివ్వాలని అన్నారు.ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరా లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.త్రాగునీటి వనరులు గుర్తించి అందుబాటులో ఉంచాలన్నారు.బోర్లు ఫ్లషింగ్ చేయాలని అవసరమగు మరమ్మతులు చేయాలన్నారు.పంప్ సెట్లు అన్ని పనిచేయునట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.అవసరమైతే ప్రయివేటు నీటి వనరులను లీజుకు తీసుకోవాలన్నారు.ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాల్సి ఉన్నచోట గ్రామ పంచాయతీల ట్యాంకర్లను వినియోగించాలన్నారు.నర్సరీలు,విద్యుద్దీపాలు, మురుగు కాల్వలు,అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఇంటి పన్నులు,లే అవుట్ అనుమతులు,నాలా ట్యాక్స్ సక్రమంగా వసూలు చేయాలన్నారు.మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాల విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వడ దెబ్బ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు.నీడ, త్రాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వినోద్,డిఆర్డీఓ సన్యాసయ్య,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇటుక దందా

**-చోద్యం చూస్తున్న అధికారులు**

**-కనీస విద్యుత్ మీటర్ కూడా లేదు నిత్యం 100 బుగ్గలు వెలుగుతున్నాయి**





**తొలి అక్షరం/పెద్దవంగర,ఏప్రిల్22:** పెద్దవంగర మండల కేంద్రం లోని కూతపెట్టు దూరములో ఇటుక దందా ఇష్టారాజ్యంగా జరుగుతుంది.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తూ అధిక సొమ్ము చేసుకుంటున్నారు.ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.పంట పొలాల్లో ఇటుకల బట్టి తయారీ చేస్తూ ఇతర రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇటుక బట్టీ నుంచి వచ్చే బూడిద,పొగతో పక్కనే ఉన్న రహదారి వెంట వెళ్తున్న వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి తయారు చుట్టుపక్కల పంట పొలాలు ఉండడంతో ఇటుక పట్టి నుంచి వెలువడే పొగ బూడిదతో పంటలు ధ్వంసం అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టా భూమికి కనీసం నాలా కన్వర్షన్ కూడా కట్టకుండా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారు.అధికారులకు నెలవారిగా ముడుపులు ముట్టడంతో చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.చోద్యం చూస్తున్న అధికారులుఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి పై చర్యలు తీసుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు.రెవెన్యూ అధికారులకు,పోలీస్ అధికారులకు,విద్యుత్ అధికారులకు,మైనింగ్ అధికారులకు,ఫారెస్ట్ అధికారులకు,స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు నెలవారిగా ముడుపులు ముడుతున్నాయి.దీంతో ఏ ఒక్క అధికారి కూడా ఇటుక బట్టివైపు రాకుండా చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఇటికల బట్టికి తయారీ కేంద్రానికి తీసుకోవలసిన అనుమతులు స్థానిక గ్రామపంచాయతీ,రెవెన్యూ శాఖ,మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి.దీంతోపాటు పట్టా భూమిని నాలాకన్వర్షన్ చేసుకొని తయారీకి ఉపయోగించుకోవాలి.

**విద్యుత్ మీటర్ కూడా లేదు:**
ఒక్క నెలవారి విద్యుత్ బిల్లు పెండింగ్ లో ఉంటే విద్యుత్ అధికారులు వచ్చి మీటర్ కనెక్షన్ తొలగిస్తున్నారు.కానీ ఇటుకల బట్టిలో సుమారు 100 బుగ్గలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి.కనీసం విద్యుత్తు మీటర్ కూడా లేదు.

**చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు:**
ఇటుక బట్టీకి అవసరం మట్టిని ఆయా గ్రామాలలోని చెరువుల కుంటల నుంచి తీసుకొస్తున్నారు.ఉపాధి హామీ కూలీలు తీసిన మట్టి కూడా ఇటుక బట్టీకే వెళుతుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## యూనియన్ బ్యాంక్ కొంపెల్లి సీరోలు శాఖ నూతన ప్రాంగణ భవనం మహోత్సవం

**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్22:** ఉమ్మడి కురవి మండలంలోని సీరోలు మండలం కేంద్రంలో నూతన యూనియన్ బ్యాంకు భవనం ప్రారంభోత్సవానికి హాజరైన యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ హైదరాబాద్ నుంచి ముఖ్యఅతిథిగా అజయ్ కుమార్ హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు.ఈ భవనం ఎడవెల్లి వెంకటమ్మ భవన్ గా నిర్మితమై,ఈ భవన సముదాయంలో ఎడవల్లి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ కు అనుసంధానం చేసి వారు గొప్ప మనసును చాటుకున్నారు.ఇంకా మహిళా సంఘాలకు కోటి 50 లక్షల చెక్కును అజయ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్(జోనల్ ఆఫీస్) హైదరాబాద్ అజయ్ కుమార్ తో పాటు,ఎడవల్లి వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ స్వాతంత్ర సమరయోధులు,శివాలయ వెంకటేశ్వర స్వామి



చారిటబుల్ ట్రస్ట్ కొంపెల్లి-సీరోలు చైర్మన్ ఎడవెల్లి హర్షవర్ధన్ రెడ్డి,పలుగుల సత్యం(రీజినల్ మేనేజర్) వరంగల్,అప్పి గట్టల మహేష్(డిప్యూటీ రీజినల్ మేనేజర్)వరంగల్,కొంపెల్లి-సీరోలు




యూనియన్ బ్యాంక్ శాఖ మేనేజర్ గుగులోతు సంతులాల్,బ్యాంక్ సిబ్బంది మరియు ఏపిఎం సత్యనారాయణ,మహిళా సంఘాల బాధ్యులు రామారావు,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై వరి ధాన్యం ఆరబోత

**-ప్రమాదాల బారిన ప్రయాణికులు**

**తొలి అక్షరం/పాపన్నపేట,ఏప్రిల్22:**రహదారులపై రైతన్నలు వరి ధాన్యంను నిర్లక్ష్యంగా ఆరబోయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దీంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి.ముఖ్యంగా పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామ శివారు ప్రాంతంలో పండిన వరి ధాన్యం మొత్తం రహదారులపై ఆరబోయడంతో కొత్తపల్లి నుండి జోగిపేట,చింతకుంట వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైతులు పగటి పూట ధాన్యాన్ని ఆరబోసి రాత్రిళ్ళు ధాన్యాన్ని అదే రోడ్డుపై కుప్పలుగా పోయడంతో పాటు వాటి చుట్టూ హద్దురాళ్ళు పెట్టడంతో వాటికి తగిలి



వాహనదారులు తీవ్ర గాయాల పాలైన సంఘటనలు మండలంలో చాలా చోటు చూసుకున్నాయి.గత కొంతకాలం క్రితం యూసుఫ్ పేట,కూర్తివాడ ప్రాంతంలో వరి ధాన్యం కుప్పలకు తగిలి పలువురు ద్విచక్ర వాహన దారులు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఏది ఏమైనా వరి ధాన్యాన్ని రోడ్డుపై నిర్లక్ష్యంగా ఆరబోసి వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఇంపాక్ట్ క్లబ్ బెస్ట్ ట్రైనర్ గా జమున



**తొలి అక్షరం/ తొర్రూర్ రూరల్,ఏప్రిల్22:**ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ బెస్ట్ ట్రైనర్ గా తొర్రూర్ పట్టణం కు చెందిన మాశెట్టి జమున ఇటీవల ఫౌండర్ గంపా నాగేశ్వర్ చేతుల మీదుగా అందుకున్నట్లు జమున తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ట్రైనర్ గా మోటివేటర్ గా తన సేవలను గుర్తించి తొర్రూర్ డివిజన్ అధ్యక్షురాలు గా నియమించారని అన్నారు.ఊరికి ఒక స్పీకర్ ఇంటికొక ట్రైనర్ అనే నినాదం తో ప్రతి ఒక్కరిని చైతన్య పరుస్తూ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఏర్పడిందని తొర్రూర్ ప్రాంతం లో తన సేవలు అందిస్తామన్నారు.

### హైదరాబాదులో రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారుడు అవసరాన్ని బట్టి వడ్డీ రేటు



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,ఏప్రిల్22:**సమయానికి రుణం తీర్చలేనీ బాధితులపైకి రౌడీలను పంపించి మారుణ ఆయుధాలతో బెదిరిస్తున్న పోలీసులు చర్యలు తీసుకోవడం కాదు కదా కనీసం బాధితుల ఫిర్యాదులు కూడా తీసుకోవడం లేదువిషయానికొస్తే కందుకూరి రమేష్ అనే ఇతను ఇతరుల అవసరాల నిమిత్తం డబ్బులు ఇచ్చి 10శాతం వడ్డీకి వసూల్ చేస్తూ ఇవ్వని వారి వారి వద్ద నుంచి డబ్బులు వసులు చేయుటకు రౌడీలను వెంట పెట్టుకొని ఆయుధాలతో భదేరిస్తుంటాడు ఇవ్వక పోతే చంపుతానని భదేరింపులకు గురిచేస్తుంటాడు ముంబయి నుండి వచ్చి హైదరాబాద్ శివారులో ఉన్న ఉప్పల్ ప్రాంతంలో వ్యాపారం కొనసాగిస్తున్నాడు ఇతనికి కొంత మంది స్థానిక పోలీసులు కొంతమంది రౌడీముకలు అండగా వ్యవహరిస్తున్నారు.

### గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటిన ఇనుగుర్తి విజ్ఞాన హైస్కూల్ విద్యార్థులు

**-విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి 16 సీట్లు సాధించిన విద్యార్థులు**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్22:**ఇనుగుర్తి మండలో ఇటీవల విడుదలైన గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష టీజీసెట్ 2024 ఫలితాలలో ఇనుగుర్తి మండలంలో విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి 16సీట్లు సాధించారు.పరీక్ష రాసిన 20 మంది విద్యార్థులలో తాడూరి హరినాథ్ దేశ బోయిన మానస,మట్టపల్లి నితీష,గుండెబోయిన భావన,నవ్య, జాటోత్ పల్లవి,సొల్లేటి పల్లవి,యనమల్ల ప్రియాంక, సొల్లేటి హర్షిని,తాడూరి హరినాథ్,చెడుపాక చరణ్, సుంకరి ఆకర్షణ,ప్రసాద్,భూక్య అరవింద్,గ్యార హృతిక్,శివరామకృష్ణ,గిద్దె సాత్విక్,చెర్రీ సీట్లు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి వీరేందర్ రెడ్డి తెలిపారు.ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరిచి సీట్లు సాధిస్తున్నారని తెలిపారు.మా పాఠశాల ఉపాధ్యాయ బృందం పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి కోచింగ్ ఇస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి మోహన్,చంద్రమోహన్,భాస్కరాచారి,అనిత,నిర్మల, అర్చన,స్వప్న,నీరజ లు సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్22:**శ్రమించి తీరా పంట చేతికొస్తుందనుకునే సమయంలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోవడం,సాగునీరు అందకపోవడంతో పంట చేతికందక పెట్టుబడి కూడా రాకపోవడంతో అప్పుల భారం రైతులను వెంటాడడంతో మహబూబాబాద్ జిల్లా మరిపేడ బంగ్లా మండలం మాకులతండ చెందిన యువ రైతు ఇస్లావత్ శ్రీను తండ్రి దేవుల యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.గతంలో ఇదే యాసంగి సీజన్లో ఓవైపు ఎస్సారెస్పీ ద్వారా,మరోవైపు కాళేశ్వరం ద్వారా సాగునీరు అందేది.దాంతో పంట చివరి వరకు పుష్కలమైన నీటితో మంచి దిగుబడి వచ్చేది.కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతుల ప్రాణాల మీదికి తెస్తుంది. ఇలాంటి ఎంతోమంది రైతులు పంట దిగుబడి సరిగా లేక పంట పొలాలు ఎండిపోవడంతో అప్పుల భారం పెరిగి చివరికి ఏం చేయాలో తెలియక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ప్రభుత్వం పంట నష్టం పోయిన రైతులను ఆదుకోవాలి.పంట దిగుబడులేక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ఓ రైతుగా వేడుకుంటున్న.

# ఓబీసీ మోర్చా డోర్నకల్ కన్వీనర్ గా హరికృష్ణ గౌడ్

## -నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్

**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్22:**నీలికుర్తి గ్రామానికి చెందిన ఆకుల హరికృష్ణ గౌడ్, ఓబీసీ మోర్చా డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ గా



జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆకుల హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ..తన నియమకానికి సహకరించిన జిల్లా నాయకుల కు అభినందనలు తెలుపుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటూ,ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి మండలంలోని ఓబీసీ మోర్చా మండల అధ్యక్షు లను కలుపుకొని పోయి ఓబీసీలను బలోపేతం చేయడమే నా లక్ష్యం అని చెప్పారు.నరేంద్ర మోడీ ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రతి కార్యకర్తకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు.మహబూబాద్ గడ్డమీద కమలం పువ్వు ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుల అరెస్టును ఖండించండి

## -ఏఐకే ఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్22:** అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుల అరెస్టును ఖండించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో అరెస్టులను నిరసిస్తూ ప్రభుత్వాల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో సాయిలు మాట్లాడుతూ...ఖమ్మం మార్కెట్లో జరుగుతున్నటువంటి అక్రమ దళారి దోపిడీలను నిరసిస్తూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ముందు ధర్నా చేస్తుంటే అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



కోటేశ్వరరావు తదితర నాయకులఅరెస్టులనువిద్దూరమన్నారు.ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో దళారులు వ్యాపారస్తులు కుమ్మక్కైరైతులుపండించినటువంటి పంటలకు సరైనటువంటి ధరను నిర్ణయించకుండ,ఖమ్మంలోనే కాకుండా మిగతా వ్యవసాయ మార్కెట్లలో కూడా ఇదే పరిస్థితి ఉందని చెప్పుకోవచ్చు.కాబట్టి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే దళారి దోపిడి వ్యవస్థను రద్దుచేసి రైతులకు న్యాయం చేకూరేల చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ప్రతి పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న,పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు తొట్టి హరీష్,మైబు హుస్సేన్,రాములు,వెంకన్న,వీరమ్మ, భద్రమ్మ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ కనుమరుగవ్వడం ఖాయం

## -కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్22:**తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనేది నామరూపాలు లేకుండా పోతుంది అని వివరించారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులను యువతి యువకులను నిర్లక్ష్యం చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వలన బిఆర్ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుందని అన్నారు.ఫలితంగా అధికారాన్ని కోల్పోయిందని వివరించారు.పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలో దిగాడని మరోసారి ఆయన తన సత్తా చాటేందుకు



సిద్ధమవుతున్నాడని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ తీసి యువతీ యువకులను అన్ని విధాలుగా ఆదుకుంటాడని తెలిపారు.డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ డోర్నకల్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని తెలిపారు.మహబూబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి బలరాం నాయక్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.ఎంపీగా ఉన్నప్పుడు మాలోతు కవిత డోర్నకల్ మండలానికి డోర్నకల్ రైల్వే జంక్షన్ కు ఏమి చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీ నేతలకు ఏమాత్రం లేదని తెలిపారు.రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న ప్రజల కోరిక అతి త్వరలోనే నెరవేరబోతుందని తెలిపారు.దేశం కోసం కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ దే అనే వివరించారు.

# అసమర్ధ పాలనకు స్వస్తి చెప్పండి పార్లమెంట్ అభ్యర్థి నామ


**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్22:**తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ అస్మార్ధ పాలనకు ప్రజలు డ్రైవర్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు నట్టేట మునిగారని ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల సన్నాయిక సమావేశం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ...రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మబలికి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు.10 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఐదు నెలల కాలంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారని ఆయన దూయబెట్టారు.ఆరు గారంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని అన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ మభ్యపెట్టి రైతులను మోసం చేశారని అన్నారు.మహిళలకు



రూ.2500 ప్రతి పేదవాడికి ఇంటి స్థలం తో పాటు ఇంటిని కట్టిస్తామని కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు.పాలేరు ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో లేకుండా నిత్యం పాలేరు క్యాంప్ ఆఫీస్ తాళాలు వేసి ఉంటుందని అన్నారు.నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.ఎవరెన్ని కేసులు పెట్టిన ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాకపాడుకుంటామని ఆయన అన్నారు.ప్రతి కార్యకర్త బూతు లెవల్ లో పనిచేసే మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తాళ్లూరు జీవన్ కుమార్,కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ,తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు,బెల్లం వేణు భాష, బోయిన వీరన్న,జోగుపర్తి వెంకటేశ్వర్లు,ఆలస్యం నాగేశ్వరరావు,బీరోలు ఎంపిటిసి మాలతి,సోషల్ మీడియా అధ్యక్షులు ఆర్మీ రవి,రావూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసీఆర్ సేవదల అధ్యక్షులు



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్22:** నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసీఆర్ సేవాదళ అధ్యక్షులు బోడగం చంద్రారెడ్డి సోమ వారం నెల్లికుదురు మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన నక్క వెంకన్న కొమరమ్మ దంపతుల కుమారుడు ఏ ఆర్ కానిస్టేబుల్ మక్కా భరత్ స్వప్న వివాహాలకు హాజరైన మహబూబాద్ జిల్లా కెసిఆర్ సే వదల అధ్యక్షుడు బోడగం చంద్రారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాడూరి కార్తీక్,పవన్,రాజు,నక్క సందీప్,జర్నలిస్ట్ తాడూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్22:**2024 ఎస్ఎస్సి ఫలితాల్లో బూర్జ మండలం ఓవి పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.ఈ ఏడాది 97 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 97 మంది విద్యార్థులు కూడా ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులయ్యారని.మండలంలో అగ్రస్థానం నిలిచారని ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు తెలిపారు.చింతాడ అనన్యశ్రీ 581,డి.పవిత్ర 581,కే.పూర్ణిమ 578 మార్కులతో మండలంలోని అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు.అంతేకాకుండా నూటికి నూరు శాతం రిజల్ట్ వచ్చిందని తెలిపారు.ఫస్ట్ క్లాస్ పాసైన విద్యార్థులకు ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు అభినందన తెలుపుతూ వారి కృషికి ప్రోత్సహించిన ఉపాదాయులకు తల్లిదండ్రులకు.ధన్యవాదాలు తెలిపారు.ఇంత మంచి ఫలితాలను అందించిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బందికు మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ ఎన్ శ్యాంసుందర్రావు,ఎంఈఓ 2 బొడ్డేపల్లి ధనుంజయరావు ఈ ఫలితాలు సాధనకు కృషిచేసిన విద్యార్థులకు అభినందనలు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు కు మండల విద్య శాఖ అధికారి ప్రత్యేకమైన కృతజ్ఞత అభివందనాలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్22:**పర్యావరణ పరిరక్షణ మీద అవగాహనా కల్పించేందుకు,మనం ప్రపంచ ధరిత్రి దినోత్సవాని జరుపుకుంటామని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ అన్నారు.ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోమవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అన్నారియా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ భూమి అన్ని జీవరాశులకు సొంతం అన్నారు.భూమిమీద పుట్టిన ఏ జీవం శాశ్వతం కాదని,పర్యావరణాన్ని సంరక్షించవల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ పర్యావరణ పరిరక్షణకు చాలా తోడ్పడుతుందని పేర్కొన్నారు. నేడు క్లాత్ బ్యాగులను అందజేయడం హర్షినీయమన్నారు. క్లబ్ చేపట్టే కార్యక్రమాలకు తన వంతు కూడా సహకారం అందజేస్తామని కమిషనర్ తెలిపారు. క్లబ్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు తమ క్లబ్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు నటుకుల మోహన్, డాక్టర్ బాడాన దేవభూషణ రావు,టి రాంగోపాల్,శిల్లా మణి,సభ్యులు దీర్ఘాసి తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలవలస పట్టణంలో టెన్త్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన శ్రీవాణి స్కూల్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్22:**విడుదలైన ఆంధ్రప్రదేశ్ టెన్త్ ఫలితాలలో కూన హర్షిత 587 మార్కులు సాధించి పట్టణంలో రెండవ స్థానంలో నిలిచింది.అంతేకాకుండా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.మొత్తం 29 మంది విద్యార్థులకు గాను 19మంది విద్యార్థులకు 500 పై మార్కులు సాధించి ఆమదాలవలస మండలంలో అగ్రస్థానంలో నిలిచింది.ఇంతటి ఘణత సాధించిన విద్యార్థులకు శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ లు పుష్పగుచ్చాలతో సత్కరించారు.తమ పిల్లలను చక్కగా తీర్చిదిద్దిన స్కూల్ యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సనపల అన్నాజీ నామినేషన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్22:**ఆమదాలవలస నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సనపల అన్నాజీరావు ఉదయం 11 గంటల ప్రాంతంలో నామినేషన్ రిటర్నింగ్ అధికారికి నవీన్ కుమార్ కు అందజేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం సనపల అన్నాజీరావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధిష్టానం ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి బి ఫామ్ ఇచ్చారు నియోజకవర్గం ప్రజలు అందరూ హస్తం గుర్తుకి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారుఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వచ్చినటువంటి ప్రతి కార్యకర్తకు నమస్కారము తెలియజేసుకుంటూ వారి ఆదరభిమానం ఎన్నటికీ మరువలేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న ఉపాధి హామీ పనులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్22:**వేసవిలో వ్యవసాయ పనులు ముగిసిన అనంతరం పల్లెల్లో పనులు లేక సన్న చిన్న కారు రైతులు కూలీలు పట్టణాలకు పనుల కోసం వెళ్లే తరుణం లో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం తీసుకురావడంతో పని కోసం పట్టణాలకు వెళ్లే కూలీ లు తమ సొంత గ్రామాల్లోని ఉపాధి హామీ పనులు నిరాటకంగా కొనసాగిస్తున్నారు.మండల పరిధి లోని ఎర్రగడ్డ తిరుమలాయపాలెం పిండిప్రోలు వెదుళ్ల చెరువు దమ్మాయిగూడెం పాతర్లపాడు హైదర్ సాయి పేట జల్లేపల్లి సుబ్లేడు కాకరవాయి జూపెడ పైనంపల్లి బీరోలు ఆయా గ్రామాల్లో జోరుగా సాగుతున్న ఉపాధి హామీ పనులు.జోరుగా కొనసాగుతున్నాయి గ్రామాల్లో ఉన్న ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా గుర్తింపు కార్డులు పొందిన ప్రతి ఒక్కరికీ పనులు కలిపిస్తున్నామని అధికారులు చెప్పారు.గ్రామాల్లో ముఖ్యంగా చెరువుల్లో మరమ్మతు పనులు, పూడికతీత,రోడ్ల నిర్మాణం,పొలం కాలువల నిర్మాణం, హరితహారంలో మొక్కలు నాటడం,మొక్కలకు కందకాలు తీయడం వంటి అనేక రకాల పనులను ఉపాధి హామీ పథకంలో ద్వారా నీటి వనరులు, వాగులు,కుంటలు,చెరువుల ఆధునికీకరణ,పొలాల చుట్టూ సరిహద్దులు,అంతర్గతంగా కందకాలు, పంటకుంటలు,ఊట కుంటలు,ఇంకుడు గుంతల తవ్వకం వంటి పనులు చేస్తున్నారు.అలాగే ఖాళీ ప్రదేశాలు,చెరువుల గట్లపై మొక్కలు నాటడం,వాటిని సంరక్షించడం చేస్తున్నారు.ఎర్రగడ్డ గ్రామంలో పనిచేస్తున్న ప్రాంతంలో కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎర్రగడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ గోవింద సుధాకర్ మాకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని కూలీలు హర్షం వ్యక్తం చేశారు.

## భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ విజయాన్ని కాంక్షిస్తూ

### -చౌటుప్పల్ లో ఖమ్మం జిల్లా సిపిఎం నేతల విస్తృత ప్రచారం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్22:**భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జాంగిర్ విజయాన్ని కాంక్షిస్తూ చౌటుప్పల్ లో సిపిఎం ఖమ్మం జిల్లా నేతలు ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా పార్టీ సభ్యుడు కొమ్ము శ్రీను మాట్లాడుతూ...నిత్యం ప్రజల కోసం 30 సంవత్సరాల జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ ఎండి జహంగీర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. గ్రూప్ మీటింగులు ఇంటింటి ప్రచారం ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రధానంగా బీసీ కాలనీ విద్యానగర్ ముత్యాలమ్మ సెంటర్ మార్కండేయ సెంటర్ పోస్ట్ ఆఫీస్ పద్మశాలి కాలనీలో విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ కార్యదర్శి బండారు నరసింహ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్,భద్రయ్య,కళ్యాణ్,సులోచన,అమరావతి, మురళి,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధురాలు ముత్తమ్మ కి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఏప్రిల్22:**తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామనికి చెందిన మొగుళ్ళ సత్తయ్య తల్లి స్వతంత్ర సమార యోధురాలు మొగుళ్ళ ముత్తమ్మ మృతి చెందగా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి నివాళ్ళు అర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు,పోనుగోటి సోమేశ్వరరావు,తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఐలయ్య కుర్ర శ్రీనివాస్,వెంకటాపురం గ్రామం మాజీ సర్పంచ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని ఐకియా మాల్‌కు కన్స్యూమర్ ఫోరం జరిమానా.. అసలు కారణం ఇదే..

**హైదరాబాద్:** పేపర్ క్యారీ బ్యాగ్‌కు చార్జీలు వసూలు చేయడంతో బాధ కలిగించిన స్థానిక నివాసికి రంగారెడ్డి జిల్లా వినియోగదారీ ఫోరంను ఆశ్రయించాడు. దీనిపై కన్స్యూమర్ ఫోరం కమిషన్ హైదరాబాద్‌లోని ఐకియాను రూ. 1000 నష్టపరిహారం వినియోగదారునికి చెల్లించాలంటూ ఆదేశించింది. హైదరాబాద్‌కు చెందిన వినియోగదారు జూన్ 2021లో ఐకియా నుండి రూ. 816 విలువైన వస్తువులను కొనుగోలు చేశారు. అయినప్పటికీ క్యారీ బ్యాగ్‌ను అందించలేదు.హైదరాబాద్‌లోని ఐకియా మాల్‌కు కన్స్యూమర్ ఫోరం జరిమానా.. అసలు కారణం ఇదే..పేపర్ క్యారీ బ్యాగ్‌కు చార్జీలు వసూలు చేయడంతో బాధ కలిగించిన స్థానిక నివాసికి రంగారెడ్డి జిల్లా వినియోగదారీ ఫోరంను ఆశ్రయించాడు. దీనిపై కన్స్యూమర్ ఫోరం కమిషన్ హైదరాబాద్‌లోని ఐకియాను రూ. 1000 నష్టపరిహారం వినియోగదారునికి చెల్లించాలంటూ ఆదేశించింది. హైదరాబాద్‌కు చెందిన వినియోగదారు జూన్ 2021లో ఐకియా నుండి రూ. 816 విలువైన వస్తువులను కొనుగోలు చేశారు. అయినప్పటికీ క్యారీ బ్యాగ్‌ను అందించలేదు. దీంతో గద్యంతరం లేక ఐకియా లోగో ముద్రించిన బ్యాగ్‌ను రూ. 20 పెట్టి కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీంతో అతనికి ఎదురైన అన్యాయం వేరొకరికి జరగకూడదని, ఇలాంటి ఒత్తిడి వేరొకరికి ఐకియా సంస్థ ఇవ్వకూడదనే ఉద్దేశంతో ఈ అన్యాయంపై వినియోగదారీ ఫోరంను ఆశ్రయించారు. తనకు ఎదురైన అన్యాయంపై మాట్లాడుతూ పెద్ద పేరొందిన సంస్థ కస్టమర్లను కవర్ల పేరుతో నిలువునా దోపిడీకి గురి చేస్తున్నారని కోర్టులో వాదించాడు.దీనికి కౌంటర్‌గా ఐకియా తన వాదనలను వినిపించింది. క్యారీ బ్యాగ్‌లను కొనుగోలు చేయమని వినియోగదారులను బలవంతం చేయలేదని తమ సొంత బ్యాగులను క్యారీ చేసేందుకు అనుమతిస్తున్నట్లు ఐకియా పేర్కొంది. అయితే, ఐకియా లోగోను ముద్రించి ఉన్న బ్యాగులను తీసుకువెళ్లినందుకు ఛార్జ్ చేయడాన్ని కమిషన్ తప్పుబట్టింది. దీనికి వాణిజ్యపరమైన అనుమతి లేదని కమిషన్ పేర్కొంది. వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఐకియా స్టోర్ కమిషన్‌కు చెందిన వినియోగదారుల న్యాయ సహాయ ఖాతాలో రూ.5,000 డిపాజిట్ చేయాలని కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 8 నుండి 45 రోజులలోపు అన్ని ఆర్డర్‌లను తప్పనిసరిగా పాటించాలని, లేని పక్షంలో రూ. 5,000పై సంవత్సరానికి 24% వడ్డీ రేటు విధించబడుతుందని కమిషన్ పేర్కొంది. వ్యాపారాలు వినియోగదారుల రక్షణ చట్టాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని తెలిపింది.ఇలాంటి సంఘటనే గతంలో స్పెన్సార్స్ సూపర్ మార్కెట్లో కూడా చోటు చేసుకుంది.

## బీఎస్పీ స్టార్ క్యాంపేయినర్ గా శివరాజ్



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్22:** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన దార్ల శివరాజ్ ను బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి స్టార్ క్యాంపెనర్ గా ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియమించినట్లు ఒప్రకటనలో తెలిపారు.ఈ సంధ్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ..దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొనడానికి స్టార్ క్యాంపెయినర్ గా అవకాశం కల్పించిన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు,ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ మాయావతి,బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,సెంట్రల్ కో ఆర్డినేటర్ కు కృతజ్ఞత లు తెలిపారు.ప్రస్తుతం దార్ల శివరాజ్ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా మహబూబాబాద్ పార్లమెంటరీ ఇంచార్జీ గా కొనసాగుతున్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొన్ని పార్లమెంటరీ స్థానాల్లో బీఎస్పీఅభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంచేసే అవకాశం దక్కింది.దార్ల శివరాజ్ నియామకం తో పార్లమెంటుజిల్లా,అసెంబ్లీపరిధిలోని నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష లో సత్తా చాటిన మునిగలవేడు విద్యార్థులు




**తొలిఅక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్22:** 2024 విద్యాసంవత్సరం గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఎంపికై తమ సత్తా చాటారు.మండలం లోని మునిగల వీడు ప్రాథమిక పాఠశాల కు చెందిన 4వ,తరగతి విద్యార్థులు 5వ,తరగతి ప్రవేశం కోసం మార్చిలో ఎంట్రన్స్ టెస్ట్ రాయగా ఇద్దరు విద్యార్థులు దబ్బెట సహస్ర,షేక్ దావీదు లు ఎంపికయ్యారు.పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు యాకయ్య ప్రతి సంవత్సరం ఎంట్రన్స్ ఫీజు తో సహా విద్యార్థులకు సొంత ఖర్చులతో మెటీరియల్ తీసుకువచ్చి కోచింగ్ ఇస్తూ ప్రోత్సహించడం వలన విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడియం వెంకటయ్య యాకయ్యను ఈ సందర్భంగా అభినందించారు.కాగా సంబంధిత విద్యార్థుల కు మెమెంటోలు అందజేసి ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరామ్ రమేష్, రహిమతున్నీస,వెంకటరమణ,మధు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఎం ఎల్ ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్22:** ఘనంగా 55వ సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.సోమవారం నెల్లికుదురు మండలం దుర్గ భవాని గ్రామపంచాయతీ శివారు భగ్న తండాలో సిపిఐ ఎం ఎల్ జెండా ను జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న ఎగరవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ...1969 ఏప్రిల్ 22న సిపిఐ సిపిఎం పార్టీలు అనుసరించిన రివినిస్టు నయా రివినిస్టు విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి చార్ మహేందర్ తరిమిల్ల నాగిరెడ్డి దేవులపల్లి లా నాయకత్వంలో సిపిఎంఎల్ పార్టీని స్థాపించారని అన్నారు.పీడితుల పక్షన నిలబడిన నాయకులు దొరలను పటేళ్లను భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని అన్నారు.సమ్మెలు కూలి రేట్ల పెంపు సారా వ్యతిరేక పోరాటాల ద్వారా లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు పంచి పెట్టిందని అన్నారు.లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు పంచి పెట్టిందని పోడు భూములను కొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు.ఇంకా రైతాంగ సమస్యలపై గిట్టుబాటు ధర కావాలని అనేక పోరాటాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజల కోసం తమ ప్రాణాలను తృణపాయంగా త్యాగం చేశారని తెలిపారు.దేశంలో పీడిత ప్రజల విముక్తి సిపిఐ ఎంఎల్ ద్వారానే సాధ్యము అవుతుందన్నారు.రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పోటు శక్తులకు భారతదేశాన్ని తాకట్టు పెడుతున్నారు.ఎన్నికల సందర్భంలో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారు.కేంద్రంలో బిజెపి 8 సంవత్సరాలు గడిచినా ఏమియు మన రాష్ట్రంలో దేశంలో అభివృద్ధి చెందటంలో విఫలమైందని అన్నారు.ఢిల్లీ నడి సెంటర్లో రైతులు పైన తెచ్చిన మూడు చట్టాలను మన దేశ ప్రధానమంత్రి ఈనాటి వరకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా కాలయాపన.ఢిల్లీ సెంటర్లో పెద్ద ఎత్తున దేశ చరిత్రలో చేయనటువంటి రైతాంగ పోరాటాలని అణచి వేయడానికి నరేంద్ర మోడీ కుట్రలు ఫన్నీ సజావుగా చేస్తున్న రైతాంగ పోరాటాలను భంగం చేసేందుకు అనేక పోలీసు బలగాలను మొహరిస్తూ నిర్బంధాన్ని కలిగిస్తూ చేస్తున్నటువంటి పోరాట రైతాంగ పోరాటాన్ని అణిచివేసేందుకు మోడీ ప్రభుత్వం పాసిస్తూ విధానాలను అనుసరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మోడీ ఇచ్చినటువంటి మూడు చట్టాలను విరమించుకోవాలని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడి బీభత్సంతో రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాలు



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్22:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నామాలపాడు గ్రామ పంచాయతీలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం,గాలి దుమారం కారణంగా నామలపాడు గ్రామ పంచాయతీలోని ధర్మాపురంలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి, గాలి దుమారానికి ఇంటిపై కప్పులు, ఇల్లు నేలమట్టమయ్యాయి వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడం వల్ల వారి నిత్యావసర వస్తువులు,బియ్యం వగైరా వస్తువులు తడిసి ముద్దయ్యాయి దీంతో వారు తినడానికి తిండి లేక నానా అగ చాట్లు పడ్డారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు వీధిన పడ్డాయి. దీనితో తమ గోడును వినిపిస్తూ విలేకర్ల ముందు వారి ఆవేదన వెల్లబుచ్చారు.గాలి దుమారానికి చెట్లుకూలి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.గాలి బీభత్సవానికి జరిగిన నష్టాన్ని రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో పరిశీలన చేసి ఉన్నత అధికారులకు సమాచారం అందజేస్తమని వారికి ధైర్యం ఇచ్చారు. వారికి జరిగిన నష్టానికి తగిన ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని గ్రామ ప్రజలు ఉన్నతాధికారులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ,ప్రజలు,యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా తమ్మినేని సీతారాం నామినేషన్

**-నాలుగు మండలాలు,మున్సిపాలిటీ నుండి తరలి వచ్చిన పార్టీ క్యాడర్**

**-తమ అభిమాన నేత పట్ల ప్రేమాభిమానాలు చాటుకున్న వైనం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్22:** నాలుగున్నర దశాబ్దాల కాలం నుండి ప్రజాక్షేత్రంలో అలుపెరగని ప్రజా నేతగా కీర్తి గాంచిన ఏపీ శాసనసభాపతి మరియు ఆముదాలవలస నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం పట్ల పలువురు తమ ప్రేమాభిమానాలు చాటుకున్నారు.మే 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అమదాలవలస నియోజవర్గం నుండి వైసీపీ తరఫున సోమవారం నామినేషన్ పత్రాలును తమ్మినేని సీతారాం దాఖలు చేశారు. ఆరు పర్యాయాలు దాటి ఎమ్మెల్యేగా ఆముదాలవలస నుండి గెలుపొందిన సీతారాం, పదేళ్లపాటు మంత్రిగా, ప్రభుత్వ విప్ గా,ఐదేళ్లపాటు శాసనసభాపతిగా తెలుగు రాష్ట్రాలకు ఆయన సుపరిచితులు.ట్రబుల్ షూటర్ గా గుర్తింపు పొందిన తమ్మినేని సీతారాం అంటే పార్టీలకు అతీతంగా అభిమానిస్తారు.సోమవారం ఆర్ ఓ ఎదుట నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.ఆముదాలవలస, సరుబుజ్జిలి,పొందూరు,బూర్జ మండలాలు పరిధిలో గల గ్రామాల నుండి,ఆముదలవలస మున్సిపాలిటీ నుండి వేలాదిగా నామినేషన్ కార్యక్రమానికి ప్రజానీకం తరలివచ్చారు.దారి పొడుగునా మేళ తాళాలతో కార్యకర్తలు సందడి చేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దారిపొడిగిన మంచినీరు,మజ్జిగ వంటివి ఏర్పాటు చేశారు. నామినేషన్ అనంతరం పలువురు అభిమానులు తమ్మినేని సీతారా%శీ% ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వైసీపీకి అఖండ మెజారిటీ చేకూర్చాలని ఆయన పార్టీ అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ మునుపటి స్థితికి భారతీయులు.. ఏడాదిలో 3 టూర్లు



భారతీయ పౌరులు ఏ విషయంలోనూ వెనుకంజ వేయడానికి ఇష్టపడరు. తినడం, తాగడమే కాదు, ప్రయాణాలు చేయడంలోనూ దూసుకుపోతున్నారు. ఒకప్పుడు భారతీయులు తెగ తింటున్నారు అంటూ అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. అన్నట్టుగానే అప్పటి వరకు పేదదేశంగా ముద్రపడ్డ మన దేశంలో ఊబకాయం అన్నది కూడా ఒక సమస్యగా మారింది. ఇదిలా ఉంటే ఇప్పుడు "భారతీయులు తెగ తిరుగుతున్నారు" అనేలా పరిస్థితులు తయారయ్యాయి. పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ తీర్థయాత్రలు చేసేవారు కొందరైతే హిల్‌స్టేషన్లు, లోయలు, నదులు, జలపాతాలు, బీచ్‌లు ఇలా.. ప్రకృతి సోయగాలను ఆస్వాదిస్తూ విహార యాత్రలు చేసేవారు మరికొందరు. ఒంటరిగా ప్రపంచాన్ని చుట్టేసేవారు కొందరుంటే.. సకుటుంబ సమేతంగా యాత్రలు చేసేవారు మరికొందరు.. ఇలా మొత్తానికి తమ అభిరుచులను నెరవేర్చుకునే క్రమంలో డబ్బు ఖర్చు చేయడానికి ఏమాత్రం వెనుకాడడం లేదు. ప్రయాణీకుల సంఖ్య ప్రతియేటా గణనీయంగా పెరుగుతోంది. ఏడాదికి మూడు టూర్లకు వెళ్లే వారి సంఖ్య 2023లో దాదాపు 25% పెరిగిందని కొన్ని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన నెమ్మదించిన తర్వాత తొలిసారిగా పర్యాటక రంగంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇంకా చెప్పాలంటే పరిస్థితులు సాధారణం కంటే మరింత మెరుగుపడ్డాయి.కోవిడ్-19 సమయంలో ఆ మహమ్మారిని నియంత్రించే క్రమంలో యావత్ ప్రపంచం తనకు తానుగా లాక్‌డౌన్ చేసుకుంది. ఫలితంగా ప్రపంచం మొత్తం ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ప్రయాణాల మాట దేవుడెరుగు.. కనీసం పొరుగింట్లోకి తొంగి చూడ్డానికి కూడా సాహసించని రోజులవి. ఆ మహమ్మారికి వ్యాక్సిన్ కనిపెట్టి, భయాలు పోగొట్టినా సరే.. ప్రపంచం మళ్లీ అంత త్వరగా కోలుకోలేదు. మహమ్మారి తరువాత కూడా ప్రయాణం ఆగిపోయింది. ప్రజల రాకపోకలు తగ్గాయి. పర్యాటక రంగంలో వేగం మందగించింది. 2019 డిసెంబర్లో మొదలైన మహమ్మారి కారణంగా 2020, 2021 సంవత్సరాలు పూర్తిగా నిర్బంధంలో కొనసాగాయి. 2022 నుంచి పరిస్థితులు కాస్త చక్కబడినప్పటికీ.. పర్యాటక రంగం మాత్రం ఆశించినంత ముందుకు సాగలేదు. అయితే ఇప్పుడు మరోసారి మునుపటి పరిస్థితులను గుర్తుచేస్తున్నాయి. అంతర్జాతీయ బుకింగ్‌లు మళ్లీ ఊపందుకున్నాయి. దాదాపు మూడింట ఒక వంతు మంది ప్రజలు నెల రోజులు ముందుగానే అంతర్జాతీయ బుకింగ్‌లు చేస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో అలాంటివారిలో కోల్‌కతా ప్రజలు ఎక్కువగా కనిపిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి 3 నెలల ముందుగానే టిక్కెట్లు బుక్ అవుతున్నాయి. మరో ఆసక్తికరం విషయం ఏంటంటే.. కోల్‌కతాలోని ప్రయాణికులు భారతదేశం లోపల (డొమెస్టిక్) మాత్రమే కాదు, దేశం వెలుపల (ఇంటర్నేషనల్) ప్రయాణాలకు సైతం ఆసక్తి చూపుతూ 3నెలల ముందుగానే విమాన టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారు. ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ "మేక్ మై ట్రిప్" (%మీుఎవ వీఎ ుతీఱజూ%) సేకరించిన 'ఇండియా ట్రావెల్ ట్రెండ్స్' రిపోర్ట్‌లో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ సంస్థ ద్వారా ప్రయాణ ఏర్పాట్లు చేసుకుంటున్న 10 కోట్ల కంటే ఎక్కువ మంది యాక్టివ్ యూజర్ల బుకింగ్ డేటా ఆధారంగా ఈ లెక్కలు బయటపడ్డాయి.గత ఏడాది నుంచి భారతదేశంలో ప్రయాణాలు క్రమక్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. విమాన ప్రయాణాల బుకింగ్ సరళిని గమనిస్తే.. దేశీయ విమాన సర్వీసుల బుకింగ్‌లలో 46% వారం రోజులు ముందుగానే బుక్ అవుతున్నాయి. అంతర్జాతీయ బుకింగ్‌లలో దాదాపు సగం కనీసం రెండు వారాల ముందుగానే బుకింగ్ జరుగుతుంటాయి. అంతర్జాతీయ ప్రయాణాల్లో కేవలం మూడింట ఒక వంతు మాత్రమే ప్రయాణ తేదీ కంటే ఒక నెల ముందు టికెట్లు ఖరీదు చేస్తుంటారు. ప్రస్తుతం కోవిడ్ అనంతర భారతదేశంలో ప్రయాణాల పెరుగుదల చాలా స్పష్టంగా కనిపిస్తోంది. డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (%ణ+జూ%) డేటా ప్రకారం 2023లో దేశీయ ప్రయాణీకులు 15.2 కోట్లకు చేరుకున్నాయి. ఇది 2022లో నమోదైన 12.3 కోట్ల సంఖ్య కంటే 24% ఎక్కువ. కోవిడ్ కంటే ముందునాటి గణాంకాల్లో 2019లో నమోదైన 14.4 కోట్ల ప్రయాణాల కంటే కూడా ఇది 6% ఎక్కువే.%ఈ బుకింగ్‌లలో చోటుచేసుకుంటున్న మరికొన్ని ఆసక్తికర అంశాలను పరిశీలిస్తే.. ప్రయాణ టిక్కెట్లు బుక్ చేసుకునే సమయంలో మహిళలు ఎక్కువగా విండో సీట్లు తీసుకోవడానికే మొగ్గు చూపుతున్నారని తేలింది. ప్రయాణ సమయంలో ఆహారం, పానీయాల బుకింగ్‌లను గమనిస్తే.. టొమాటో %-% కీర దోస, పనీర్, సలాడ్, శాండ్‌విచ్ వంటి వంటకాలు దేశీయ విమానాలలో అత్యధికంగా ఆర్డర్ చేస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ గణాంకాలన్నీ విమాన ప్రయాణాలకు సంబంధించిందే. రైలు ప్రయాణాలు, టికెట్ల బుకింగ్ తీరును విశ్లేషిస్తే.. అధిక ధరతో కూడిన వందేభారత్ వంటి వేగవంతమైన రైలు ప్రయాణాలకు యాత్రికులు మొగ్గుచూపుతున్నారు. వందే భారత్ రైళ్లలో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. దేశీయ పర్యాటకం (%ణశీఎవర్‌ఱష ుశీబతీఱంఎ%)లో రైలు ప్రయాణాలదే కీలక భాగం. అత్యధిక మంది ప్రయాణికులు నేటికీ వీటిపైనే ఆధారపడుతున్నారు. పర్వదినాలు, వేసవి సెలవులు వంటి సమయంలో రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ఇదంతా దేశీయ పర్యాటక రంగ పురోగతిని సూచిస్తోంది.

# 'ఎన్‌కౌంటర్‌కు తగిన మూల్యం చెల్లించుకుంటారు'.. బీజేపీ నేతలకు మావోల హెచ్చరిక..



చత్తీస్‌ఘడ్‌లోని కంకేర్ అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ గురించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మావోయిస్టుల గురించి కచ్చితమైన సమాచారంతోనే పోలీసులు మెరుపుదాడి చేశారు. నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ సమావేశం గురించి కచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారంతోనే భద్రతా బలగాలు దాడి చేశాయి. గత నెల రోజుల నుంచి మావోయిస్టుల కదలికలపై గట్టి నిఘా పెట్టారు.చత్తీస్‌ఘడ్‌లోని కంకేర్ అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ గురించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మావోయిస్టుల గురించి కచ్చితమైన సమాచారంతోనే పోలీసులు మెరుపుదాడి చేశారు. నార్త్ బస్తర్ డివిజన్ కమిటీ సమావేశం గురించి కచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారంతోనే భద్రతా బలగాలు దాడి చేశాయి. గత నెల రోజుల నుంచి మావోయిస్టుల కదలికలపై గట్టి నిఘా పెట్టారు. హ్యూమన్ ఇంటెలిజెన్స్‌తో పాటు ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి 29 మంది మావోయిస్టులను మట్టుబెట్టారు. 200 మంది జవాన్లు దట్టమైన అటవీ ప్రాంతంలోకి చొచ్చుకెళ్లారు. బస్తర్ ఫైటర్స్ , డీఆర్‌జీతో పాటు బీఎస్‌ఎఫ్ సిబ్బంది కూంబింగ్‌లో పాల్గొన్నారు. నదీ ప్రాంతాన్ని దాటగానే భద్రతా దళాలు కదలికలను గమనించిన మావోయిస్టు సానుభూతిపరులు బాణాసంచా కాల్చారు. మావోయిస్టులను అప్రమత్తం చేయడానికి ప్రయత్నించారు. కాని అలర్ట్‌గా ఉన్న జవాన్లు రెండు దిక్కుల్లో కూంబింగ్‌ను కొనసాగించారు.ఇది తునికాకు సేకరణ సీజన్ కావడంతో కాంట్రాక్టర్ల నుంచి వసూళ్లు చేయడానికి అక్కడికి మావోయిస్టులు వచ్చినట్టు గుర్తించారు. మావోయిస్టులు వాడిన విస్తరాకుల ఆధారంగా వాళ్ల క్యాంప్‌ను గుర్తించి పోలీసులు చుట్టుముట్టారు. నారాయణ్‌పూర్ అటవీ ప్రాంతం దగ్గర ఇరుపక్షాల మధ్య హెూరాహెూరి కాల్పులు జరిగాయి. మావోయిస్టుల ఏరివేతకు గత జనవరిలో సూర్యశక్తి ఆపరేషన్ నిర్వహించారు. దీనికి భిన్నంగా తాజా ఆపరేషన్ కొనసాగింది. వాస్తవానికి మావోయిస్టు అగ్రనేత శంకర్ రావును అరెస్ట్ చేయడానికి తాము ప్రయత్నించామని , కాని అటువైపు నుంచి కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిపినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పోలీసులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ఈ ఎన్‌కౌంటర్ తరువాత మావోయిస్టులు ప్రతీకార దాడులకు దిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. బీజేపీ నేతలు ఎన్‌కౌంటర్‌కు తగిన మూల్యం చెల్లించుకుంటారని ఇప్పటికే మావోయిస్టు పార్టీ హెచ్చరించింది. ఈనెల 25వ తేదీన బంద్‌కు పిలుపునిచ్చారు.